కాంగ్రెస్ పాలనలో అభివృద్ధి శూన్యం

మాజీ ఎమ్మెల్యే రాజయ్య

రైతులతో మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్యే రాజయ్య

చిల్పూరు, నవంబర్ 6 : కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన 11నెలల్లో రూ.85వేల కోట్లు అప్పు చేసినా రాష్ట్రంలో జరిగిన అభివృద్ధి శూన్యమని మాజీ ఎమ్మెల్యే టి రాజయ్య అన్నారు. బుధవారం మండలంలోని నష్కల్, వెంకటాద్రిపేటలో ఐకేపీ ధాన్యం కొనుగోలు కేంద్రాలను బీఆర్ఎస్ శ్రేణులతో కలిసి ఆయన పరిశీలించారు. అనంతరం రాజయ్య మాట్లాడుతూ రాష్ట్ర అభివృద్ధి పేరుతో అప్పులు తెస్తున్న సీఎం రేవంత్ రెడ్డి కాంగ్రెస్ అధిష్టానానికి కమీషన్లు ఇస్తూ తన పదవిని కాపాడుకుంటున్నాడని ఆరోపించారు. కేసీఆర్ పాలనలో అప్పులు చేసినా అభివృద్ధి జరిగిందన్నారు. సాగునీటి ప్రాజెక్టులు నిర్మించి లక్షలాది ఎకరాలకు నీరు అందించామన్నారు. రూ.72వేల కోట్లను రైతుబంధు పథకంలో అందించారని వివరించారు. 1994 నుంచి ఇప్పటివరకు నియోజకవర్గంలో కడియం శ్రీహరి చేసిన అభివృద్ధి శూన్యమని రాజయ్య తెలిపారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ, నియోజకవర్గ ఇన్‌చార్జి ఆకుల కుమార్, చిల్పూరు మండల ఇన్‌చార్జి మాలోత్ రమేశ్‌నాయక్, నియోజకవర్గ కో ఆర్డినేటర్ కేశిరెడ్డి మనోజ్‌రెడ్డి, నష్కల్ గ్రామశాఖ అధ్యక్షుడు అరూరి స్వామి, మాజీ మార్కెట్ డైరెక్టర్లు బత్తుల రాజన్‌బాబు, రంగు హరీశ్, చిర్ర రాజు, వెంకన్న, కోటి, మోటం రాములు, అరుణ్ పాల్గొన్నారు.

మృతుల కుటుంబాలకు పరామర్శ

చిన్నపెండ్యాల గ్రామ సీనియర్ జర్నలిస్టు వేణు తల్లి పోత్కునూరి సుగుణ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందారు. బుధవారం మాజీ ఎమ్మెల్యే తాటికొండ రాజయ్య సుగుణ చిత్రపటం వద్ద నివాళులర్పించి కుటుంబసభ్యులను పరామర్శించారు. రాజవరంలో కన్నెబోయిన బక్కయ్య, ఎడ్ల రమ్య, మృతదేహాలను సందర్శించి నివాళులర్పించారు. కుటుంబ సభ్యులను పరామర్శించి అంత్యక్రియాల్లో పాల్గొన్నారు. చిల్పూరు మండల ఇన్‌చార్జి మాలోత్ రమేశ్‌నాయక్, మార్కెట్ మాజీ డైరెక్టర్ బత్తు రాజన్‌బాబు, వెంకన్న, వెంకటస్వామి, మోటం రాములు, చుక్క అరుణ్, జక్కుల కోటి పాల్గొన్నారు.

నిధుల వినియోగాన్ని పరిశీలించిన కేంద్ర బృందం

కేంద్ర బృందానికి స్వాగతం పలుకుతున్న మహిళలు

దేవరుప్పుల, నవంబర్ 6 : గ్రామాల్లో కేంద్ర ప్రభుత్వ నిధుల వినియోగం తీరును నేషనల్ లెవల్ మానిటరింగ్ టీం సభ్యులు పరిశీలించారు. టీం సభ్యులు జుబేర్ కివీస్, జస్సీ లారెన్స్ మండలంలోని సీతారాంపురం, ధరావత్‌తండాల పరిధిలో బుధవారం పర్యటించారు. వారు అభివృద్ధి పనులను ప్రత్యక్షంగా చూసి రికార్డు చేశారు. ఉపాధి హామీ పనులు, పింఛన్లు, మహిళా సంఘాల పనితీరును అడిగి తెలుసుకున్నారు. కేంద్ర ప్రభుత్వ నిధుల మంజూరీ, అభివృద్ధి, సంక్షేమ పథకాల అమలును పరిశీలించారు. మహిళా సంఘాలతో సమావేశమై వారు సాధిస్తున్న ప్రగతిని అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో కేంద్ర బృందం వెంట ఏపీడీ చంద్రశేఖర్, డీపీఎం వినీల్, ఎంపీడీవో లక్ష్మీనారాయణ, ఎంపీవో సురేశ్‌కుమార్, ఏపీవో శ్రీనివాస్, ఏపీఎం వెంకట్‌రెడ్డి, సీసీలు, వీవోఏ, సంఘాల ప్రతినిధులు ఉన్నారు.

జమిలి ఎన్నికలతో ప్రజాస్వామ్యానికి ముప్పు

జనగామ రూరల్, నవంబర్ 6 : కేంద్ర ప్రభుత్వం దేశంలో జమిలి ఎన్నికలను తీసుకురావాలని చూస్తున్నదని, దీనివల్ల ప్రజాస్వామ్యానికి ముప్పువాటిల్లే ప్రమాదముందని సీపీఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యుడు ఎండీ అబ్బాస్ హెచ్చరించారు. బుధవారం మండలంలోని ఎర్రగొల్లపహాడ్ గ్రామంలో నిర్వహించిన సీపీఎం మండల 8వ మహాసభలో ఆయన మాట్లాడారు. జమిలితో ప్రజలు ప్రశ్నించే హక్కును, మాట్లాడే హక్కును, ఓటువేసే హక్కును కోల్పోతారన్నారు. ఒకేదేశం ఒకే ఎన్నిక వల్ల డబ్బులు ఉన్నవాళ్లు మాత్రమే ఎన్నికల్లో పోటీచేసే పరిస్థితి వస్తుందన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రజలకు ఇచ్చిన హామీలు అమలు చేయడం లేదన్నారు. పత్తికి రూ.10వేలు మద్దతు ధరను అమలు చేయాలన్నారు. కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి మోకు కనకారెడ్డి, మండల కార్యదర్శి బోడ నరేందర్‌యాదవ్, నాయకులు సాంబరాజుయాదగిరి, బూడిద గోపి, ఉపేందర్, విజేందర్, ప్రకాశ్, మీట్యానాయక్, మల్లేశ్, రాజు, బాలరాజు, వివిధ గ్రామాల నాయకులు పాల్గొన్నారు.

సీపీఎం మండల కార్యదర్శిగా వెంకటేశ్

బచ్చన్నపేట, నవంబర్ 6 : సీపీఎం బచ్చన్నపేట మండల పార్టీ కార్యదర్శిగా రెండో సారి తమ్మడపల్లికి చెందిన సీనియర్ నాయకుడు బెల్లంకొండ వెంకటేశ్‌ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. మంగళవారం రాత్రి వరకు పోచన్నపేటలో జరిగిన పార్టీ మహాసభలో కార్యకర్తలు, నాయకులు కలిసి రెండో సారి వెంకటేశ్‌ను మండల కార్యదర్శిగా ఎన్నుకున్నారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

సెప్టిక్ ట్యాంక్ క్లినర్

SepTeK

★ సెప్టిక్ ట్యాంక్ క్లినర్ నూతన సాంకేతిక పరిజ్ఞానంతో గల్ఫర్ మిషన్ ద్వారా సెప్టిక్ ట్యాంక్ క్లీన్ చేయబడును. డి.ఎస్. రావు.
Cont: 9849145043, 9866584455.
NTW-326503

WANTED HELPERS

jobs Apply Now!

★హైదరాబాద్ నందు 5 స్టార్ హోటల్‌లో పని చేయుటకు "హెల్పర్లు" కావలెను. 12 గంటల డ్యూటీ, 18,000/- జీతం, రూమ్+ఫుడ్ ఫ్రీ. వయస్సు: 18-30 సం॥లు.
No Consultency, Direct Job. Contact: 9885283513.
NT-335863_All

CHANGE OF NAME
I, CHINTAKINDI SRINIVAS LAXMAN S/o Laxman Gangaram Chintakindi R/o H.No.1-7-1326, Flat No.502, Road No.5, VSM Nilayam, Advocates Colony, Hanamkonda, Hanamkonda. Have changed my name from CHINTAKINDI SRINIVAS LAXMAN to CHINTAKINDI SRINIVAS and solemnly declare.

CHANGE OF NAME
★I, AFREEN KHANAM (Old Name) W/o. ABDUL HAMEED KHAN, R/o. H.No: 2-1-260, STREET: DUBBA WADA, Mandal: METPALLY-505325, District Jagtial, Telangana, Have changed my name as AFREEN NAAZ.
NTK-325733

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

అతి తక్కువ ఖర్చు అత్యధిక ప్రచారం

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్
4 లైన్ల బ్లాక్ అండ్ వైట్ ప్రకటన కేవలం 200/- మాత్రమే
4 లైన్ల బ్లాక్ అండ్ వైట్ 4 ప్రకటనలకు కేవలం 600/- మాత్రమే
ప్రతి అదనపు లైన్‌కు 50/- మాత్రమే
ప్రకటనల విభాగం : 9182777552
HANAMKONDA 9182777563 9182777961
WARANGAL 9182777556
JAYASHANKAR BHUPALPALLY - 9182777559
MULUGU - 9182777135
MAHABUBABAD - 9182777557
JANGAON - 9182777565

కుటుంబ సర్వే పకడ్బందీగా నిర్వహించాలి

కలెక్టర్ షేక్ రిజ్వాన్ బాషా

కొడకండ్ల : అధికారులకు సూచనలు చేస్తున్న అదనపు కలెక్టర్ పింకేశ్‌కుమార్

జనగామలో స్టిక్కర్ అంటిస్తున్న కలెక్టర్

చిల్పూరు : లింగంపల్లిలో సర్వేను పరిశీలిస్తున్న డీపీవో స్వరూప

జనగామ చౌరస్తా/పాలకుర్తి, నవంబర్ 6 : సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వేను పకడ్బందీగా నిర్వహించాలని కలెక్టర్ షేక్ రిజ్వాన్ బాషా అన్నారు. బుధవారం జనగామ మున్సిపాలిటీ పరిధిలోని వీవర్స్‌కాలనీ, గిర్నిగడ్డ, కుర్మవాడ ఏరియాల్లో, పాలకుర్తి మండల కేంద్రంలో జరిగిన సర్వేను కలెక్టర్ రిజ్వాన్‌బాషా పరిశీలించారు. సర్వే నిర్వహణకు చేపట్టిన ఇండ్ల జాబితా తయారీలో భాగంగా పలు ఇండ్లకు కలెక్టర్ స్వయంగా సర్వే స్టిక్కర్లను అంటించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజల సామాజిక, ఆర్థిక, విద్య, ఉపాధి, రాజకీయ అంశాలపై ప్రతి ఇంటి కుటుంబ సమగ్ర సర్వేను ప్రభుత్వం చేపట్టినట్లు తెలిపారు. సర్వేలో భాగంగా ప్రజల నుంచి సేకరించిన వివరాలను గోప్యంగా ఉంచడం జరుగుతుందన్నారు. ఎన్యూమరేటర్లకు సరైన సమాచారాన్ని ప్రజలు అందించి సహకరించాలని కోరారు. ఈ నెల 6 నుంచి 8వ తేదీ వరకు సర్వే ఎన్యూమరేటర్లు తమకు కేటాయించిన బ్లాక్‌లోని 150 ఇండ్లను సందర్శించి జాబితాను రూపొందిస్తారని తెలిపారు. 9వ తేదీ నుంచి కుటుంబ సభ్యుల వివరాలు సేకరించి వెంటనే నమోదు చేస్తారని పేర్కొన్నారు. జనగామ పట్టణంలో స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ సుహాసిని, మున్సిపల్ కమిషనర్ వెంకటేశ్వర్లు, పాలకుర్తిలో స్పెషన్ డిప్యూటీ కలెక్టర్ సుశీల, ఎంపీడీవో ఆవుల రాములు, తహసీల్దార్ శ్రీనివాసరావు, పంచాయతీ కార్యదర్శి చారి, ఆర్ఐ రాకేశ్ పాల్గొన్నారు.

సర్వే తీరును పరిశీలించిన జడ్పీ సీఈవో

నర్మెట : రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన సర్వేను జనగామ జిల్లా పరిషత్ సీఈవో మాదురిషా బుధవారం మండల కేంద్రంతోపాటు బొమ్మకూర్ గ్రామ పంచాయతీలో పరిశీలించారు. ఎన్యూమరేటర్లకు పూర్తి వివరాలు అందించేలా ప్రజలకు అవగాహన కల్పించాలని సూచించారు. ఎంపీడీవో అరవింద్, సీనియర్ అసిస్టెంట్ రఘు, పంచాయతీ కార్యదర్శులు, అధికారులు పాల్గొన్నారు.

ఇంటింటా సర్వే స్టిక్కర్లు

బచ్చన్నపేట : రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన ఇంటింటా సమగ్ర సర్వేలో భాగంగా మొదటి రోజు సర్వే స్టిక్కర్లను ఇంటి దర్వాజలకు అంటించారు. మండలంలోని 26జీపీల్లో పంచాయతీ కార్యదర్శులు, ఉపాధ్యాయులు, ఫీల్డు అసిస్టెంట్లు, అంగన్‌వాడీ టీచర్లు ఎన్యూమరేటర్లు స్టిక్కర్లు వేసే కార్యక్రమంలో పాల్గొన్నారు. అదేవిధంగా ఇండ్ల మ్యాప్‌ను సైతం సిద్ధం చేసుకుంటున్నారు. కార్యక్రమాన్ని మండల ప్రత్యేకాధికారి రామారావు, ఎంపీడీవో మల్లికార్జున్, తహసీల్దార్ ప్రకాశ్‌రావు పర్యవేక్షించారు. సర్వేను పకడ్బందీగా చేపట్టాలన్నారు.

జనగామ మండలంలో..

జనగామ రూరల్ : కులగణనలో భాగంగా బుధవారం మండలంలో సర్వే సిబ్బంది ఇంటింటికీ స్టిక్కరింగ్ వేశారు. ఎల్లంలలో ఎంపీడీవో సంపత్‌కుమార్ పాల్గొని ఇంటింటికీ స్టిక్కర్లు వేశారు.

శివునిపల్లిలో..

స్టేషన్ ఘన్‌పూర్ : మండలంలోని శివునిపల్లి గ్రామంలో సర్వే సిబ్బందితో తహసీల్దార్ వెంకటేశ్వర్లు సర్వే స్టిక్కర్లను ఇంటింటా అంటించారు. మండలంలో 14,760 ఇండ్లు ఉన్నాయని, ఈ నెల 8 వరకు ఇంటింట స్టిక్కర్లు అంటించి, 9వ తేదీ నుంచి సర్వే నిర్వహించనున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో సర్వే సూపర్‌వైజర్ సంధ్యారాణి, జూనియర్ అసిస్టెంట్ సుమలత, ఆపరేటర్ రాజు తోపాటు 18 మంది సర్వే సిబ్బంది పాల్గొన్నారు.

సరైన సమాచారం ఇవ్వాలి..

కొడకండ్ల : ఎన్యూమరేటర్లకు ప్రజలు సరైన సమాచారం ఇచ్చి సహకరించాలని అదనపు కలెక్టర్ పింకేశ్‌కుమార్ అన్నారు. మండలంలో జరుగుతున్న సామాజిక, ఆర్థిక, విద్య, ఉపాధి, రాజకీయ సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే తీరును బుధవారం ఆయన పరిశీలించారు.

లింగంపల్లిలో పరిశీలించిన డీపీవో..

చిల్పూరు : లింగంపల్లిలో సమగ్ర సర్వేను డీపీవో స్వరూప పరిశీలించారు. ప్రజలు సర్వేకు సహకరించాలని కోరారు. చిల్పూరు ఎంపీడీ వో శంకర్‌నాయక్, ఎంపీవో మధుసూదనాచారి, మాజీ సర్పంచ్ ఏదునూరి రవీందర్, కారోబార్ పాల్గొన్నారు.

ట్రాన్స్‌జెండర్లను గౌరవించాలి

జనగామ చౌరస్తా, నవంబర్ 6 : ట్రాన్స్‌జెండర్లను సమాజం గౌరవించాలని జనగామ జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి, సీనియర్ సివిల్ జడ్జి సీ విక్రమ్ అన్నారు. బుధవారం జిల్లా కోర్టు ఆవరణలో ట్రాన్స్‌జెండర్లు, సెక్స్ వర్కర్లకు న్యాయ విజ్ఞాన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జడ్జి విక్రమ్ హాజరై మాట్లాడుతూ ట్రాన్స్‌జెండర్లు, సెక్స్ వర్కర్లకు భారత రాజ్యాంగంలో ప్రత్యేక హక్కులున్నాయని తెలిపారు. పౌర సమాజంలో వారు గౌరవప్రదమైన జీవితం గడిపే స్వేచ్ఛ ఉందన్నారు. చట్టాలపై వారికి అవగాహన కల్పించారు. విద్యార్హతలు కలిగిన పలువురు ట్రాన్స్‌జెండర్లను న్యాయ సేవాధికార సంస్థలో పారా లీగల్ వలంటీర్లుగా నియమిస్తామని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో లీగలైట్ డిఫెన్స్ కౌన్సిల్ చీఫ్ మంచాల రవీందర్, అసిస్టెంట్ లీగల్ డిఫెన్స్ కౌన్సిల్ ఈ జ్యోత్స్న, రాగల్ల శ్రీహరి, పారా లీగల్ వలంటీర్లు చెన్నోజు సుందరయ్య, రాములు, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు అనిత, ఉష పాల్గొన్నారు.

చండిక అమ్మవారికి పుస్తెల తాడు అందజేత

అర్చకులకు పుస్తెలతాడు అందజేస్తున్న వెంకన్న కుటుంబ సభ్యులు

పాలకుర్తి, నవంబర్ 6 : శ్రీ సోమేశ్వర లక్ష్మీనర్సింహస్వామి ఆలయంలోని చండీక అమ్మవారికి భక్తులు పుస్తెల తాడు బహూకరించారు. బుధవారం ఆలయ ఈవో సల్వాది మోహన్ బాబు, ఆలయ సూపరింటెండెంట్ కొత్తపల్లి వెంకటయ్యలకు అందజేశారు. మహబూబాబాద్ జిల్లా దంతాలపల్లి మండలంలోని దాట్ల గ్రామానికి చెందిన గొలి వెంకన్న, సుజాత, అరవింద్, భానుప్రియా, చల్లా మనోహర్, భవానీ కుటుంబ సభ్యులు కలిసి స్వామి వారికి 29గ్రాముల 540మిల్లీ గ్రాముల బంగారు పుస్తెలతాడు బహూకరించారు. దీని విలువ రూ.2లక్షల20వేల ఉంటుందన్నారు. అర్చకులు దేవగిరి అనిల్‌శర్మ, మత్తగజం నాగరాజశర్మ, డీవీఆర్ శర్మ, లక్ష్మణ్నశర్మ, రాములు, మేరుగు మధుసూదన్ పాల్గొన్నారు.

ట్రంపు గెలుపుపై హర్షం

ట్రంపు విగ్రహానికి పూలమాల వేస్తున్న అభిమానులు

బచ్చన్నపేట, నవంబర్ 6 : అమెరికా అధ్యక్షుడిగా రెండో సారి ట్రంపు గెలుపుపై మండలంలోని కొన్నెలో అభిమానులు బుధవారం హర్షం వ్యక్తం చేశారు. ట్రంపు అభిమాని కృష్ణ ఏర్పాటు చేసిన ట్రంపు విగ్రహానికి పూలమాల వేశారు. ట్రంపు అభిమాని కృష్ణ ప్రస్తుతం తమ మధ్య లేకపోవడం బాధాకరమని గ్రామస్తులు ఆవేదన చెందారు. కార్యక్రమంలో వైఎస్ జగన్ అభిమాని బొడ్డు ప్రవీణ్, అంబాల ఆగయ్య, నర్సింహాచారి, శ్రీకాంత్, రమేశ్, మాతయ్య పాల్గొన్నారు.

విజేతలతో నిర్వాహకులు

సైక్లింగ్‌లో యువత రాణించాలి

లింగాలఘనపురం, నవంబర్ 6 : యువత సైక్లింగ్ పోటీల్లో రాణించాలని సైక్లింగ్ రాష్ట్ర అధ్యక్షుడు పీ మల్లారెడ్డి అన్నారు. మండల కేంద్రంలో బుధవారం జరిగిన రాష్ట్రస్థాయి సైక్లింగ్ పోటీల్లో ఆయన మాట్లాడారు. రాష్ట్రంలోని 23జిల్లాల నుంచి క్రీడాకారులు పాల్గొన్నారు. 450మందిలో 60మందిని ఎంపిక చేశామని, అందులో 20మందికి స్వర్ణ, 20మందికి వెండి, 20 మందికి రాగి పతకాలను అందజేసినట్లు మల్లారెడ్డి తెలిపారు. కార్యక్రమంలో ఒలింపిక్స్ జనగామ జిల్లా అధ్యక్షుడు కైలాసంయాదవ్, కుమార్‌గౌడ్, విజయకాంత్‌రావు, నర్సయ్య, కిషన్, ఎస్సై శ్రావణ్‌కుమార్, సంతోష్, కేమిడి భిక్షపతి, గవ్వల మల్లేశం, ఏదునూరి వీరన్న పాల్గన్నారు.

పద్మశాలి సంఘం రాష్ట్ర గౌరవాధ్యక్షుడిగా బాలరాజు

బచ్చన్నపేట, నవంబర్ 6 : పద్మశాలి సంఘం రాష్ట్ర గౌరవ అధ్యక్షుడిగా బచ్చన్నపేట మాజీ ఎంపీపీ, సీనియర్ నాయకుడు వేముల బాలరాజును సంఘం ఎన్నుకుంది. ఇటీవల హైదరాబాద్‌లో జరిగిన సమావేశంలో రాష్ట్ర అధ్యక్షుడు వల్లకాటి రాజ్‌కుమార్ ఈ ప్రకటన చేశారు. బాలరాజు నియామకంపై బచ్చన్నపేట మండల పద్మశాలీలు హర్షం వ్యక్తం చేశారు.

వేర్వేరుగా కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయాలి

ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని పరిశీలిస్తున్న కలెక్టర్

పాలకుర్తి, నవంబర్ 6 : ప్రభుత్వం ఏర్పాటు చేసే ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో సన్నరకం వడ్లకు, దొడ్డు రకం వడ్లకు వేర్వేరుగా కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయాలని కలెక్టర్ షేక్ రిజ్వాన్ బాషా సూచించారు. బుధవారం మండలంలోని ఈరవెన్ను, తొర్రూరు జే, పాలకుర్తిలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను కలెక్టర్ స్వయంగా పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రైతులు ధాన్యాన్ని ఆరబోసిన తర్వాతే కొనుగోలు కేంద్రానికి తీసుకురావాలన్నారు. సన్న రకం ధాన్యాన్ని ప్రోత్సాహించేందుకు రూ.500బోనస్ అందించనున్నట్లు తెలిపారు. కొనుగోలు కేంద్రాల్లో రికార్డులను సక్రమంగా నిర్వహించాలన్నారు. ధాన్యాన్ని రోడ్లపై ఆరబోయవద్దని, ఆరబోస్తే చర్యలు తీసుకోవాలని కలెక్టర్ పోలీసులను ఆదేశించారు. లైసెన్స్‌లు లేకుండా ధాన్యం, పత్తి విక్రయాలు చేపడితే చర్యలు తీసుకోవాలని తహసీల్దార్ ఆదేశించారు. ఆయన వెంట పీఏసీఎస్ చైర్మన్ గోనె మైసిరెడ్డి, తహసీల్దార్ పీ శ్రీనివాస్, ఆర్ఐ రాకేశ్, సీఈవో రణధీర్, ఏఈవోలు రాధిక, కీర్తి, దీపక్ ఉన్నారు.

బాధిత కుటుంబాలకు మాజీ మంత్రి ఎర్రబెల్లి పరామర్శ

బాధిత కుటుంబాన్ని పరామర్శిస్తున్న ఎర్రబెల్లి

పాలకుర్తి, నవంబర్ 6 : మండలంలోని ప లు బాధిత కుటుంబాలను మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు బుధవారం పరామర్శించి ఓదార్చారు. మంచుప్పల మాజీ ఉపసర్పంచ్ బొలగాల శ్రీనివాస్ ఇటీవల పాము కాటుకు గురి కాగా దయాకర్‌రావు పరామర్శించారు. పాలకుర్తిలో పండ్ల వ్యాపారి తరాల భాస్కర్ సతీమణి మమత ఇటీవల మృతి చెందగా ప రామర్శించి ఓదార్చారు. కొండాపురంలో బీ ఆర్ ఎస్ నాయకుడు సీత్యా తల్లి శాంతమ్మ, వ ల్మిడిలో చెరుకు నరేందర్ తండ్రి మృతి చెంద గా పరామర్శించారు. బమ్మెరలో వంగాల గణేశ్ కుమారుడికి చేయి విరగగా పరామర్శించారు. ఆయన వెంట బీఆర్ఎస్ మండల అ ధ్యక్షుడు పసునూరి నవీన్, ప్రధాన కార్యదర్శి మాచర్ల ఎల్లయ్య, పాము శ్రీనివాస్, కడుదు ల కరుణాకర్‌రెడ్డి, వెన్నకూస యాకయ్య, బత్తి ని గోపాల్, కత్తి సైదులు, ఎండీ మదార్, తరా ల చంద్రబాబు, కారుపోతుల వెంకటయ్య, బానోత్ మహేందర్, మంగ సోమయ్య ఉన్నారు.

సామాజిక వర్గాల వారీగా అధికారులను సర్వేకు పంపాలి

కొడకండ్ల, నవంబర్ 6 : ఏ సామాజిక వర్గం ఉన్న ప్రాంతానికి అదే సామాజిక వర్గానికి చెందిన వారిని సర్వే అధికారిగా పంపాలని, సర్వేను పారదర్శకంగా నిర్వహించాలని జీసీసీ మాజీ చైర్మన్ అభిమాన్ గాంధీనాయక్ అన్నారు. బుధవారం మండలంలోని గిర్నితండా ఎక్స్‌రోడ్డు వద్ద నిర్వహించిన సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. గిరిజన జాతి సర్వేకు వేరే సామాజిక వర్గానికి చెందిన అధికారి సర్వే అధికారిగా వస్తే తమ జాతిని తక్కువ చేసి చూపే ఆవశ్యకత ఉందన్నారు. ఈనేపథ్యంలో తమ సామాజిక వర్గానికి చెందిన అధికారినే సర్వేకు పంపాలన్నారు. మాజీ ఎంపీపీ ధరావత్ జ్యోతి, మాజీ సర్పంచ్ రాజ్‌కుమార్‌నాయక్, సురేశ్‌నాయక్, సుధాకర్‌నాయక్, వెంకన్ననాయక్ పాల్గొన్నారు.

నిజాయితీని చాటుకున్న ఆటో డ్రైవర్

కొండల్‌రెడ్డికి బ్యాగు ఇస్తున్న ఆటో డ్రైవర్ శ్రీనివాస్

స్టేషన్‌ఘన్‌పూర్, నవంబర్ 6 : మూడు తులాల బంగారం ఉన్న బ్యాగును ఆటోలో మరిచిపోగా ఆటో డ్రైవర్ గుర్తించి తిరిగి ఆ బ్యాగును బాధిత ప్రయాణికుడికి అందించి తన నిజాయితీని చాటుకున్న సంఘటన మండలంలోని తాటికొండ గ్రామంలో బుధవారం చోటుచేసుకుంది. మంగళవారం మండలంలోని కొత్తపల్లి గ్రామానికి చెందిన కొండల్‌రెడ్డి అనే వ్యక్తి తాటికొండ గ్రామానికి చెందిన మారపాక శ్రీనివాస్ ఆటోలో కొత్తపల్లి నుంచి స్టేషన్ ఘన్‌పూర్‌కు వెళ్లాడు. ఆటోలో బ్యాగు మరిచి వెళ్లిపోయాడు. గమనించిన ఆటో డ్రైవర్ బ్యాగును తెరిచి చూడగా అందులో మూడు తులాల బంగారం కనిపించింది. దీంతో వెంటనే బ్యాగు మరిచిపోయిన కొండల్‌రెడ్డి గురించి ఆరా తీశాడు. చివరికి మంగళవారం రాత్రి కొండల్‌రెడ్డి ఆచూకీ తెలియగా తాటికొండ మాజీ ఉపసర్పంచ్ మారపాక రాములు, సర్దార్ సర్వాయి పాపన్న ఆటో యూనియన్ అధ్యక్షుడు మారపాక కుమార్ సమక్షంలో బాధితుడికి బంగారంతో ఉన్న బ్యాగును అందించి తన నిజాయితీ చాటుకున్నాడు. ఆటో డ్రైవర్లు శ్రీనివాస్‌ను అభినందించారు.

ఆర్థిక సాయం అందించి ఆదుకోవాలి

స్టేషన్ ఘన్‌పూర్, నవంబర్ 6 : పాంనూర్ గ్రామానికి చెందిన సామల కుమారస్వామి వెంటిలేటర్‌పై చికిత్స పొందుతూ చావు బతుకుల మధ్య ఉన్నాడని, ఆసుపత్రి ఖర్చుల కోసం ఆర్థిక సాయం అందించి ఆదుకోవాలని బాధితుడి భార్య కృష్ణవేణి వేడుకుంది. సామల కుమారస్వామి దీపావళి రోజున ఇంటిపై నుంచి పడగా తీవ్రగాయాలై హనుమకొండలోని ఓ ప్రైవేట్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నాడు. ఇప్పటికే సుమారు రూ.మూడు లక్షలకు పైగా ఖర్చు కాగా తన నగలు, అప్పు చేసి ఆసుపత్రి బిల్లు చెల్లించినట్లు బాధితుడి భార్య తెలిపింది. నిరుపేద కుటుంబానికి చెందిన తమకు ఇద్దరు కూతుళ్లు ఉన్నారని, మానవతామూర్తులు ఆర్థిక సాయం అందించి తన భర్తను కాపాడాలని కృష్ణవేణి వేడుకుంది.

రైతులకు ఇబ్బందులు లేకుండా చూడాలి

అదనపు కలెక్టర్ రోహిత్‌సింగ్

కొడవటూరులో కొనుగోలు కేంద్రాన్ని పరిశీలిస్తున్న రోహిత్‌సింగ్

నర్మెట/బచ్చన్నపేట/చిల్పూరు, నవంబర్ 6 : ప్రభుత్వం ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూడాలని అడిషనల్ కలెక్టర్ రోహిత్‌సింగ్ అన్నారు. నర్మెట మండలంలోని వెల్దండ, కన్నెబోయినగూడెంలో, బచ్చన్నపేట మండలంలోని కొడవటూరులో, చిల్పూరు మండల కేంద్రంతోపాటు రాజవరం, వెంకరాజుపేట, మల్కాపూర్ గ్రామాల్లో పీఏసీఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఆయన బుధవారం పరిశీలించారు. వెల్దండలో పెద్ద ఎత్తున ధాన్యం సేకరణ జరుగుతున్న నేపథ్యవలో అదనంగా 60టార్పాలిన్లు పంపించాలని మార్కెటింగ్ మేనేజర్‌కు ఫోన్ ద్వారా ఆదేశించారు. రోజుకు రెండు లారీల చొప్పున మిల్లులకు ధాన్యం వెళ్లేలా కేంద్ర నిర్వాహకులు చర్యలు తీసుకోవాలని సూచించారు. రైతులకు వెంటనే వారి ఖాతాల్లో ధాన్యం అమ్మిన డబ్బులు పడేలా చూడాలని సూచించారు. కేంద్రాల్లో తాగునీటి వసతి, నీడ వసతి కల్పించాలన్నారు. నర్మెటలో ఆయన వెంట తహసీల్దార్ కేవీ రామనుజచారి, ఏపీఎం మదారపు రవి, ఆర్ఐ సాయిబాబా, సీసీలు కుమార్, యాదగిరి, కవిత, ఐకేపీ సీఏలు, కేంద్ర నిర్వాహకులు, రైతులు, కొడవటూరులో తహసీల్దార్ ప్రకాశ్ రావు, సివిల్ సప్లయి డీటీ శ్రీనివాస్, ఆర్ఐ శ్రీనివాస రావు, సీసీ సత్యనారాయణ, ఏఈవో అజయ్, నిర్వాహకులు గంగం వాణి, చిల్పూరులో తహసీల్దార్ సరస్వతి, ఎంఆర్ఐ క ల్వల శ్రీనివాస్, ఎంపీడీవో శంకర్‌నాయక్, ఐకేపీ ఏపీ ఎం రమేశ్, సీసీలు పాల్గొన్నారు.

దళితుల భూములను సబ్ స్టేషన్‌కు కేటాయించొద్దు

దేవరుప్పుల, నవంబర్ 6 : చినమడూరులో సర్వే నంబర్ 524,525,526, 527లలో ఉన్న 43ఎకరాల భూమిని గత ప్రభుత్వాలు దళితులకు కేటాయిస్తూ పట్టాలిచ్చారని, అదే భూమిని భూసేకరణ పేర తిరిగి స్వాధీనం చేసుకుని 220 కేవీ సబ్‌స్టేషన్‌కు కేటాయించాలని కొందరు చూస్తున్నారని సీపీఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు సింగారపు రమేశ్ అన్నారు